# అధికార పార్టీ జిమిక్ చేస్తుంది

**వేములవాడ విలేకర్లు**

**వేములవాడ లో రోడ్డుపై బైఠాయించి జర్నలిస్టుల నిరసన..**



**నేటిసాక్షి ప్రతినిధి వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. వేములవాడ మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై గంట గడుస్తున్నా, ఫోటోలు మరియు వీడియోలను అధికారిక డీపీఆర్ఓ గ్రూపులో అప్‌లోడ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ వేములవాడ జర్నలిస్టులు రోడ్డుపై బైఠాయించారు. వేములవాడ కౌంటింగ్ విజువల్స్ అడగగా, సిరిసిల్ల కౌంటింగ్ వీడియోలు వాడుకోవాలంటూ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంపై జర్నలిస్టులు తీవ్ర అసహనానికి గురయ్యారు. అధికారుల వైఖరిని తప్పుపడుతూ, వారి వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కౌంటింగ్ కేంద్రం వెలుపల సమాచారం కోసం ఎదురుచూస్తున్న తమకు కనీస సహకారం అందించకపోవడమే కాకుండా, ఫోన్ చేసినా స్పందించకపోవడంపై మండిపడుతున్నారు. వార్తల సేకరణలో అధికారుల నిర్లక్ష్యం వీడాలని, తక్షణమే వేములవాడ కౌంటింగ్ అప్‌డేట్స్ అందించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# గన్నేరువరం మండలంలో పెద్దపులి

**కలకలం**



**నేటి సాక్షి - గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లి గ్రామ శివారులో పెద్దపులి కనిపించిందన్న వార్త కలకలం రేపింది. గ్రామ శివారులోని బిక్క వాగు సమీపంలో లారీ డ్రైవర్ ఒకరు పెద్దపులిని చూసినట్లు గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పులి జాడల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అక్కడ పులి ఆనవాళ్లు ఏవీ లభించలేదని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు.

# భూషమ్మ కుటుంబానికి

**5వేలు ఆర్థిక సాయంఅందించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ**



**నేటిసాక్షి పాములపాడు:** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో దండగల భూషమ్మ మృతిచెందిన విషయం తెలుసుకోని, మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, గ్రామ నాయకులతో కలిసి ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు & అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున 5000/-రూపాయలు ఆర్థికసహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బోనాల భాస్కర్, జనసేన శేషు, తాటిపాటి నాయుడు, మద్దూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం





**నేటి సాక్షి, నారాయణపేట,ఇమామ్ సాబ్:** నారాయణపేట జిల్లాలో ధన్వాడ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ సౌజన్యంతో మేరా యువభారత్–మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ధన్వాడ మండలం కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకులంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యువజన అధికారి వి. కోటా నాయక్, గురుకులం ప్రిన్సిపల్ ఎం. రాజారాం ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, నెట్‌బాల్ పోటీలలో విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నెట్‌బాల్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్, పీఈటీ ఆంజనేయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్



**నేటి సాక్షి - ధర్మపురి, రాధారపు నర్సయ్య :** ధర్మపురి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 15 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించి క్లీన్ స్వీప్ చేసింది. పట్టణ రాజకీయాల్లో ఈ ఫలితం కీలక మలుపుగా మారింది.

**ప్రజల తీర్పు - కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ**

- **15 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థుల ఘన విజయం**

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పూర్తికాగానే ప్రతి వార్డులోనూ కాంగ్రెస్ అభ్యర్థులే ఆధిక్యం సాధించడం స్పష్టమైంది. మొదటి వార్డు నుండి 15వ వార్డు వరకు హస్తం పార్టీ అభ్యర్థులు వరుస విజయాలు సాధించారు. ఈ ఫలితాలతో మున్సిపల్ పాలకవర్గం పూర్తిగా కాంగ్రెస్ ఆధీనంలోకి వెళ్లింది.

**వార్డువారీగా విజేతలు వీరే.!**

1వ.వార్డులో అయ్యోరి వేణుగోపాల్, 2వ.వార్డులో సంగనభట్ల సంతోషి, 3వ వార్డులో ఇందారపు రామయ్య, 4వ వార్డులో కొమిరెల్లి పవన్ కుమార్, 5వ.వార్డులో వేముల నాగలక్ష్మి విజయం సాధించారు. అలాగే 6వ వార్డులో ముదుసుల ప్రశాంత్, 7వ వార్డులో వాంకుడోత్ విజయ్ బాబు, 8వ వార్డులో జంజిరిజాని సువర్ణ, 9వ వార్డులో వీరవేణి నాగలక్ష్మి, 10వ వార్డులో సంగి ఆనంద్ గెలుపొందారు. 11వ వార్డులో జక్కు పద్మ, 12వ వార్డులో చుక్క సంధ్య, 13వ వార్డులో చిపిరిసెట్టి రాజేష్, 14వ వార్డులో వేముల రమాదేవి, 15వ వార్డులో వోజ్జల లక్ష్మణ్ విజయం సాధించారు.

**పట్టణ రాజకీయాల్లో కొత్త దశ**

ఈ ఫలితాలతో ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలమైన స్థితిని సాధించింది. అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ సమస్యల పరిష్కారంపై ప్రజలు నమ్మకం వ్యక్తం చేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రతిపక్ష పార్టీలకు ఒక్క వార్డులోనూ అవకాశం లభించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయంతో స్థానిక రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.

# యూరియా పంపిణీలో గందరగోళం

- **అధికారులను నిలదీసిన రైతులు**
- **అనంతగిరి కోదాడ రహదారిపై రాస్తారోకో**
- **పురుగుల మందు బాటిలతో నిరసన తెలుపుతున్న రైతులు...**
- **యూరియా ఇస్తారా మందు తాగి చావమంటారా అంటూ రైతులు ఆవేదన**



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని పిఎసిఎస్ కేంద్రంలో యూరియా పంపిణీ విషయంలో రైతులు ఆందోళనకు దిగారు. స్టాక్ వచ్చిన వెంటనే కేవలం ఒక్క నిమిషంలోనే 450 కట్టలు బుక్ అయిపోయాయని తెలిసి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "స్టాక్ పెట్టిన వెంటనే ఎలా అంత మొత్తం బుక్ అవుతుంది? నిజంగా రైతులకే అందుతున్నాయా?" అంటూ వారు ప్రశ్నించారు. యాప్ ద్వారా బుకింగ్ ప్రక్రియలో పారదర్శకత లేదని ఆరోపించారు. పిఎసిఎస్ సిబ్బంది ముందుగా పెద్ద రైతులకు సమాచారం ఇచ్చి వారితో బుక్ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సామాన్య రైతులకు ఒక వీర్య కట్ట కూడా అందకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు... వ్యవసాయ అధికారులు రావాలంటూ రైతుల డిమాండ్ చేశారు.

# సీఎం కప్ జిల్లా స్థాయిలో నవజ్యోతి విద్యార్థిని విజయం




**నేటి సాక్షి - కోరుట్ల, రాధారపు నర్సయ్య :** కోరుట్ల మండలంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో కోరుట్ల పట్టణానికి చెందిన నవజ్యోతి హైస్కూల్ విద్యార్థిని ఎస్. సహర్షిత ప్రతిభ చాటుకుంది. ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గౌరవకారణంగా నిలిచింది. ఎస్. సహర్షిత

- **రాష్ట్ర స్థాయి పోటీలకు సహర్షిత ఎంపిక**

(తండ్రి ఎస్. పవన్ కుమార్) జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతగా నిలవడంతో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ఏఈ భూక్యా శ్రీనివాస్, సబ్ ఇంజినీర్ ఆకుల వరప్రసాద్, ఎఫ్‌ఎం బండ రాజావీరు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కోరుట్ల సభ్యులు ఆమెను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సుకుమారన్, ఉపాధ్యాయులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి కృషి చేసిన పీఈటీ సాయి కుమార్‌ను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో సాధించిన ఈ విజయం రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరిచే దిశగా సహర్షితకు ప్రేరణగా నిలుస్తుందని పాఠశాల వర్గాలు తెలిపాయి.

# సిఎఫ్ నిధులు రూ, కోటి 95 లక్షలు గోల్మాల్...

- **పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి....**
- **మా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయి.....**
- **సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్.....**

**నేటి సాక్షి, నారాయణపేట, మరికల, ఇమామ్ సాబ్ :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలలో సి ఎఫ్ నిధులు గోల్మాల్ చేశారని వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2008 లో మండలంలోని వివిధ గ్రామాలలో దాదాపు 105 మహిళా సంఘాలకు సంబంధించిన సి ఎఫ్ నిధులు దాదాపు రూ, ఒక కోటి 95 లక్షల రూపాయలు గోల్మాల్ చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇట్టి నిధులపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించాలన్నారు. ఒక్క కోటి 95 లక్షల రూపాయలు నిధులు డ్రా చేసినట్లు పూర్తిస్థాయిలో పూర్తి వివరాలు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. మహిళా సంఘాలకు న్యాయం జరిగే వరకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో స్థానిక మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఒంగోలు జాతి ఎడ్ల పందాలు



**నేటి సాక్షి చిలుకూరు:** చిలుకూరు మండల. బేతవోలు గ్రామం లో కనకదుర్గమ్మ జాతర శివరాత్రి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజుల బండలాగుట ప్రదర్శన ను శుక్రవారం కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పందాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు మొదటిరోజు పాల పండ్ల ఎడ్ల పందేలు జరిగినాయి రెండో రోజు మూడో రోజులు శని ఆదివారం నాలుగు పళ్ళ ఎడ్ల విభాగం ఆరుపళ్ళ ఎడ్ల విభాగం ఆదివారం న్యూ కేటగిరి ఎడ్ల పందాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు జాతీయస్థాయి ఎడ్ల పందేలులలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి నాగయ్య ఉప సర్పంచ్ ఏడుకొండలు మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీపీలు కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు...

# నారాయణ కన్నుమూత

**అఖిలపక్ష నాయకుల నివాళి**



**నేటి సాక్షి ఇమామ్ సాబ్, మరికల్:** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు పెంటమీది నారాయణ (86) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందడం పట్ల మండలంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి ఉండేవారని, మరికల్ మండలంలోని పలు గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా నిలిచారని స్థానికులు ఆయన్ని స్మరించుకున్నారు. నారాయణ మరణవార్త విన్న వెంటనే అఖిలపక్ష నాయకులు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్. సూర్యమోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మరికల్ సర్పంచ్ గోపా చెన్నయ్య, మాజీ సర్పంచ్ గోవర్ధన్, బీజేపీ అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, గొల్ల రాజేష్ యాదవ్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు మరియు గ్రామ యువజన సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని నారాయణ చేసిన సేవలను కొనియాడారు.

# భద్రత పట్ల అవగాహన సదస్సు



**నేటి సాక్షి తిరుమలాయపాలెం, మెట్టు రుద్రరాజు:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కోపరేటివ్ బ్యాంక్ లో ఆర్థిక అక్షరాసత్య అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గురించి కోపరేటివ్ బ్రాంచ్ మేనేజర్ కొప్పుల సౌజన్య మాట్లాడుతూ తమ బ్యాంకు ఖాతాదారులకు భద్రత పట్ల అవగాహన కల్పించారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ నిబంధనల ప్రకారం ప్రతి ఖాతాదారుడు తమ కేవైసీ అకౌంట్ కస్టమర్ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవడం మీ ఖాతా లావాదేవీలు సురక్షితంగా ఉండడానికి మరియు మోసాలను అరికట్టడానికి మీ కేవైసీ అప్డేట్ లేకపోతే మీ నగదు విత్డ్రా లేదా ఇతర బ్యాంకింగ్ సేవలలో ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రతి ఖాతాదారులు తప్పనిసరికి ఈ కేవైసీ ని చేయించుకోవాలని బ్రాండ్స్ మేనేజర్ కొప్పుల సౌజన్య అన్నారు ఏదైనా సహాయం కోసం నేరుగా బ్యాంకు లేదా మీ పరిధిలోని పిఎసిఎస్ సొసైటీ సీఈఓ లను సంప్రదించండి అని కొప్పుడు సౌజన్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కొప్పుల సౌజన్య, అసిస్టెంట్ మేనేజర్ చంద్రిక, ఫీల్డ్ ఆఫీసర్ కే భరత్, మరియు శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# నారాయణపేట మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు విడుదల

- **కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ముగిసిన కౌంటింగ్**



**నేటి సాక్షి ఇమామ్ సాబ్:** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. స్థానిక ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఈ లెక్కింపు నిర్వహించారు. మొత్తం 24 వార్డులకు గాను మూడు రౌండ్లలో ఫలితాలను అధికారులు వెల్లడించారు.


**కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ**

ఉదయం 8 గంటలకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి, బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాల్‌లకు తరలించారు. తొలుత పోస్టల్ బ్యాలెట్లను, అనంతరం సాధారణ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. ప్రతి వార్డులో 25 ఓట్ల చొప్పున కట్టలు కట్టి, అభ్యర్థుల వారీగా లెక్కింపు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ నల్లపు లింగయ్య నేతృత్వంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. విజేతలకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్/ఆర్డీవో రామ్ చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల లెక్కింపు ముగియడంతో పట్టణంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

**వార్డుల వారీగా విజేతలు - మెజారిటీ వివరాలు:**

1వ వార్డు: బీజేపీ అభ్యర్థి సత్య రఘుపాల్ రెడ్డి (60 ఓట్ల మెజారిటీ).
2వ వార్డు: బీజేపీ అభ్యర్థి కోనంగేరి సౌజన్య (73 ఓట్ల మెజారిటీ).
3వ వార్డు: బీఆర్ఎస్ అభ్యర్థి కాకర్ల నారాయణమ్మ (90 ఓట్ల మెజారిటీ).
4వ వార్డు: బీజేపీ అభ్యర్థి కొండా శ్వేతా యాదవ్ (148 ఓట్ల మెజారిటీ).
5వ వార్డు: బీజేపీ అభ్యర్థి రాఘవేంద్ర (371 ఓట్ల మెజారిటీ).
6వ వార్డు: బీజేపీ అభ్యర్థి ఎన్. మంజుల (152 ఓట్ల మెజారిటీ).
7వ వార్డు: బీఆర్ఎస్ అభ్యర్థి భరత్ (66 ఓట్ల మెజారిటీ).
8వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి కడెం పల్లి సత్యమ్మ (106 ఓట్ల మెజారిటీ).
9వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి మహేష్ (211 ఓట్ల మెజారిటీ).
10వ వార్డు: స్వతంత్ర అభ్యర్థి జయశ్రీ (64 ఓట్ల మెజారిటీ).
11వ వార్డు: ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థి డాక్టర్ భాగ్యవతి (244 ఓట్ల మెజారిటీ).
12వ వార్డు: బీజేపీ అభ్యర్థి అప్పిరెడ్డి పల్లి రాము (68 ఓట్ల మెజారిటీ).
13వ వార్డు: బీజేపీ అభ్యర్థి పల్లె గేరి లక్ష్మప్ప (68 ఓట్ల మెజారిటీ).
14వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి అరుణ (109 ఓట్ల మెజారిటీ).
15వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి బండి రాజేశ్వరి (87 ఓట్ల మెజారిటీ).
16వ వార్డు: బీజేపీ అభ్యర్థి కమలాపూర్ అంబిక (30 ఓట్ల మెజారిటీ).
17వ వార్డు: బీజేపీ అభ్యర్థి కల్పన (132 ఓట్ల మెజారిటీ).
18వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి గొల్ల రవితేజ (190 ఓట్ల మెజారిటీ).
19వ వార్డు: బీజేపీ అభ్యర్థి నాగమ్మ (154 ఓట్ల మెజారిటీ).
20వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి శ్వేత (562 ఓట్ల మెజారిటీ).
21వ వార్డు: బీజేపీ అభ్యర్థి కమలాపూర్ ప్రభాకర్ (129 ఓట్ల మెజారిటీ).
22వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ ఘట్ (83 ఓట్ల మెజారిటీ).
23వ వార్డు: ఎం.ఐ.ఎం అభ్యర్థి మహమ్మద్ తఖి చాంద్ (166 ఓట్ల మెజారిటీ).
24వ వార్డు: ఎం.ఐ.ఎం అభ్యర్థి మహమ్మద్ తఖి ఫీర్ (50 ఓట్ల మెజారిటీ).

# మిర్యాలగూడ పుర "పీఠం" కాంగ్రెస్ కైవసం...





- **31 వార్డుల్లో విజయకేతనం ఎగురవేసిన కాంగ్రెస్**
- **బీఆర్ఎస్ 14స్థానాల్లో విజయం**
- **ఖాతా తెరవని సిపిఎం పార్టీ....**
- **కాంగ్రెస్ ప్రజాపాలనకు పట్టం కట్టిన "పట్టణవాసులు" : ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలే మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేస్తుందని విలేకరుల సమావేశంలో శుక్రవారం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు జిల్లా పోలీసు అధికారులు పటిష్టంగా నిర్వహించారు ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయంతో 31 వార్డులో స్థానాల్లో సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థులు 14 స్థానాల్లో, బిజెపి అభ్యర్థి 01, ఏఐఎఫ్బి పార్టీ అభ్యర్థి 01స్థానంలోను, స్వతంత్ర అభ్యర్థి 01 స్థానాల్లో విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ గెలుపొందారు. త్వరలో కాంగ్రెస్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక కానున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి, గెలిపించినందుకు, తమ వెంట ఉన్నందుకు




ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలుపొందినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నికల్లోవిజయం సాధించిన అభ్యర్థులు :**

1వ వార్డు : గడ్డం దీపిక ( బీఆర్ఎస్),
2వ వార్డు : గుడిసె జానకమ్మ ( బీఆర్ఎస్),
3వ వార్డు : బంటు పద్మ ( కాంగ్రెస్ ),
4వ వార్డు : పుట్టపాక శీను (ఏఐఎఫ్బి ),
5వ వార్డు : రావూరి అరుణ ( బీఆర్ఎస్)
6వ వార్డ్ : ఆడోతు అశోక్ ( కాంగ్రెస్),
7వ వార్డు: సందేశి రజిని ( బీఆర్ఎస్),
8వ వార్డు : ఆంగోతు చక్రపాణి ( కాంగ్రెస్ ),
9వ వార్డు : అవుట శ్రీనివాస్ ( కాంగ్రెస్ ),
10వ వార్డు : తిరుమలగిరి గీత (కాంగ్రెస్ ),
11వ వార్డు : మర్రి అంజిబాబు ( బీఆర్ఎస్ )
12 వార్డ్ : దీరావత్ స్వర్ణ ( కాంగ్రెస్ )
13వ వార్డు : తిరుమలగిరి వజ్రం ( బీఆర్ఎస్ ),
14వ వార్డు: వడ్డేపల్లి శ్రీను (బీఆర్ఎస్),
15వ వార్డు : ఆర్ కె. శ్రీజ ( కాంగ్రెస్ ),
16వ వార్డు : జన్నపాల సునీత (బీఆర్ఎస్),
17వ వార్డు : నూకల కవిత ( కాంగ్రెస్ ),
18వ వార్డు: బూడిద సైదులు ( కాంగ్రెస్ ),
19వ వార్డు : ఎర్రమళ్ళ దినేష్ ( బీఆర్ఎస్ ),
20వ వార్డు : దేశిడి శ్రీలేఖ ( కాంగ్రెస్ ),
21వ వార్డు : నాగరాజు ( బీజేపీ ),
22వ వార్డు : పద్మ శెట్టి లక్ష్మి (బీఆర్ఎస్ ),
23వ వార్డు : ఎండి ఎలియాస్ (బీఆర్ఎస్),
24వ వార్డు: తీరంశెట్టి సీత (బీఆర్ఎస్),
25వ వార్డు : ఆడోత్ మనోజ్ ( కాంగ్రెస్ ) ,
26వ వార్డు : పొదిల నిక్షిత్ ( ఇండిపెండెంట్ ),
27వ వార్డు : గొట్టిముక్కుల ఝాన్సీ ( కాంగ్రెస్ ),
28వ వార్డు : గంగుల బిక్షం (బీఆర్ఎస్ ),
29వ వార్డు : షేక్ జావీద్ ( కాంగ్రెస్ ),
30వ వార్డు: ఆలగడప విజయ కుమారి(కాంగ్రెస్ ),
31వ వార్డు : చిలుకూరి సుధా ( కాంగ్రెస్ ),
32వ వార్డు: మహమ్మద్ హామీదుద్దీన్ (కాంగ్రెస్ ),
33వ వార్డు : షేక్ సాహేర బేగం ( కాంగ్రెస్),
34వ వార్డు : దైద స్వప్న ( కాంగ్రెస్ ),
35వ వార్డు : దైద సోంసుందర్ ( కాంగ్రెస్ ),
36వ వార్డు వార్డ్ : అబ్దుల్లా ( కాంగ్రెస్ ),
37వ వార్డు : పెద్దిశీనివాస్ గౌడ్ (బీఆర్ఎస్ ),
38వ వార్డు : కోడిరెక్క భవాని ( కాంగ్రెస్ ),
39వ వార్డు: మహమ్మద్ అబ్దుల్ సలీం ( కాంగ్రెస్ ),
40వ వార్డు : మిట్టపల్లి శ్రీదేవి ( కాంగ్రెస్ ),
41వ వార్డు: గుడిపాటి శిరీష ( కాంగ్రెస్ ),
42వ వార్డు : సోమగాని చంద్రకళ ( కాంగ్రెస్ ),
43వ వార్డు : మహమ్మద్ షభానాబేగం( కాంగ్రెస్),
44వ వార్డు వార్డ్ : మలగం రమేష్ ( కాంగ్రెస్ ),
45వ వార్డు వార్డ్ : బంటు వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్ ),
46వ వార్డు వార్డ్ : బంటు శ్రీను ( కాంగ్రెస్ ),
47వార్డు : ఫరూకి మహమ్మద్ ( కాంగ్రెస్ ),
48వ వార్డు: పందిరి అనిత ( కాంగ్రెస్ ).

# మహాశివరాత్రికి ముస్తాబైన వీర కాశీపట్నం శివాలయం

**నేటిసాక్షి మెట్టు రుద్రరాజు:** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు సమీపంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర కాశీపట్నం విశాలాక్షి అన్నపూర్ణ సమేత ద్వాదశి జ్యోతిర్లింగ విశ్వేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ వ్యవస్థాపకులు, పీఠాధిపతి మడికంటి వీరభద్ర స్వామి మరియు గురుమాత సుగుణమ్మ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం ఉదయం 3 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారికి పంచామృత విశేష అభిషేకములు నిర్వహించబడతాయి. అదేరోజు సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల ఉత్సవమూర్తులకు అభిషేకాలు, రాత్రి 8:30 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, అనంతరం రాత్రి 12 గంటలకు లింగోద్భవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. ఈ వేడుకల సన్నాహకాల్లో భాగంగా శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుద్రాభిషేకం మరియు రుద్ర హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పీటల మీద కూర్చుని పూజ చేయాలనుకునే దంపతులు ఆలయ నిర్వాహకులను సంప్రదించాలని ధర్మకర్తలు మడికంటి వీరభద్ర స్వామి, శంకర్ గురు స్వామి కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్దే పూజా సామాగ్రి, లడ్డు ప్రసాదం అందుబాటులో ఉంటాయని, భక్తజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

